# Entrance Examinations, 2017

# M.A. TELUGU

**Maximum Marks: 100** **Time: 2 Hours**

**Hall Ticket No.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

**General Instructions:**

i. Write your Hall Ticket Number in the OMR Answer Sheet given to you. Also write the Hall Ticket Number in the space provided above.

**ii. There is negative marking. Each Wrong answer carries -0.33 mark.**

iii. Answers are to be marked on the OMR answer sheet following the instructions provided there upon.

iv. Handover the OMR answer sheet at the end of the examination to the Invigilator.

v. No additional sheet will be provided. Rough work can be done in the question paper.

# M.A. TELUGU – 2017
## Objective Type Questions

**Marks: 100**

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం. దానిని O.M.R. షీట్ లో గుర్తించండి.

---

1. త్రయి అంటే ____________________

   A. కవి B. వ్యాకరణం
   C. పురాణం D. వేదం

2. ఊర్వశీ పురూరవుల కథ ఇందులో చెప్పబడింది.

   A. శతపథ బ్రాహ్మణం B. ఐతరేయ బ్రాహ్మణం
   C. గోపథ బ్రాహ్మణం D. కౌషీతకీ బ్రాహ్మణం

3. 'సినీవాలి' రచయిత ఎవరు?

   A. దాశరథి B. ఆరుద్ర
   C. శ్రీశ్రీ D. కృష్ణశాస్త్రి

4. 'ఒక వీరుడు మరణిస్తే వేయిమంది ప్రభవింతురు' అన్న కవి ఎవరు?

   A. తిలక్ B. అజంతా
   C. సోమసుందర్ D. ఇస్మాయిల్

5. మల్లినాథసూరి వ్యాఖ్యాన సంప్రదాయానికి చెప్పిన లక్షణాలు ఎన్ని?

   A. ఐదు B. ఆరు
   C. ఏడు D. ఎనిమిది

6. సాహిత్య జగత్తు అంతా ఈ కవి ఉచ్ఛిష్టంగా పేర్కొంటారు.

   A. బాణుడు B. సుబంధు
   C. కాళిదాసు D. దండి

7. కరుణ రసాన్ని ప్రకృతి రసంగా భావించినవారు.

   A. మమ్మటుడు B. భోజుడు
   C. భవభూతి D. భానుడు

8. 'అమ్మలుగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ' ఈ పద్యం ఏ గ్రంథంలో ఉంది?

A. రామాయణం
B. ఆంధ్రమహాభారతం
C. శివపురాణం
D. భాగవతం

9. సంకీర్తన లక్షణాన్ని సంస్కృతంలో రాసిందెవరు?

A. తాళ్ళపాక చినతిరుమలాచార్యులు
B. తాళ్ళపాక అన్నమయ్య
C. తాళ్ళపాక చిన్నన్న
D. తాళ్ళపాక తిమ్మక్క

10. భట్టుమూర్తి ఎవరి అసలు పేరు?

A. అల్లసాని పెద్దన
B. నంది తిమ్మన
C. రామరాజ భూషణుడు
D. పింగళి సూరన

11. సుబంధుని గద్యకావ్యం

A. హర్షచరిత్ర
B. వాసవ దత్త
C. కాదంబరి
D. దశకుమార చరిత్ర

12. నాటకంలో కథ మలుపు తిరిగే సంఘటన ఉండే సంధి పేరు.

A. ముఖసంధి
B. ప్రతిముఖ సంధి
C. గర్భ సంధి
D. నిర్వహణ సంధి

13. పింగళి సూరన రచించిన ద్వ్యర్థి కావ్యంఏది?

A. రాఘవ పాండవీయం
B. హరిశ్చంద్రనలోపాఖ్యానం
C. ప్రబోధ చంద్రోదయం
D. ఏదీ కాదు

14. తెలుగులో వెలువడిన మొట్టమొదటి యక్షగానం ఏది?

A. రుక్మిణీ కళ్యాణం
B. మన్నారుదాస విలాసం
C. సుగ్రీవ విజయం
D. గంగాపార్వతి సంవాదం

15. చిలకమర్తి కాలంలో ఆంధ్రదేశంలో పర్యటించిన నాటక సమాజం

A. సురభి
B. దార్వాఢ
C. హిందూ
D. జగన్నాథ విలాసినీ నాటక సమాజం

16. నాటకంలో శాంతరసం సాధ్యం కాదని భావించిన వాడు.

A. ధనంజయుడు
B. దండి
C. భరతుడు
D. మమ్మటుడు

17. వయస్ పరిమితి సంధి చేస్తే ____________________

A. వయోపరిమితి
B. వయఃపరిమితి
C. వయసో పరిమితి
D. వయ పరిమితి

18. 'బాలకవిశరణ్యం' ఎవరి రచన?

A. గురజాడ అప్పారావు
B. బసవరాజు అప్పారావు
C. గిడుగు రామ్మూర్తి పంతులు
D. గిడుగు సీతాపతి

19. 'మహతి' కీర్తనల సంపుటిని అందించిందెవరు?

A. రాయప్రోలు సుబ్బారావు
B. దేవులపల్లి కృష్ణశాస్త్రి
C. వేదుల సత్యనారాయణ
D. కాటూరి వెంకటేశ్వరరావు

20. 'ఆంధ్రపురాణం' కర్త ఎవరు?

A. మధునాపంతుల సత్యనారాయణ
B. విశ్వనాథ సత్యనారాయణ
C. వేదుల సత్యనారాయణ
D. కుందుర్తి ఆంజనేయులు

21. కొడవలి శబ్దానికి బహువచన రూపం

A. కొడవండ్లు
B. కొడవళ్లు
C. కొడవళులు
D. అన్నీ

22. 'గోవుల లోపల కపిల బహుక్షీర' ఇందలి 'లోపల' వర్ణకమును ఏమందురు?

A. నిర్ధారణ షష్ఠి
B. ఉపపద షష్ఠి
C. కారక షష్ఠి
D. శేష షష్ఠి

23. పెన్నేటి పాట ఏ ప్రాంత ప్రజల కన్నీటిగాథ

A. ఆంధ్ర ప్రజల
B. రాయలసీమ ప్రజల
C. తెలంగాణ ప్రజల
D. కళింగాంధ్ర ప్రజల

24. 'స్వప్నలిపి' ఎవరి కవితా సంపుటి?

A. ఎల్లోరా
B. ఆరుద్ర
C. అజంతా
D. దాశరథి

25. 'బాధా శప్త నది' ఎవరి రచన?

A. కొండేపూడి నిర్మల
B. విమల
C. ఓల్గా
D. గీత

26. 'అంటరాని వసంతం' రచయిత ఎవరు?

A. శివసాగర్
B. కళ్యాణరావు
C. కళ్యాణ సుందరీ జగన్నాథ్
D. కాశీభట్ల వేణుగోపాల్

27. 'అన్నదాతలు' కథారచయిత ఎవరు?

A. కేతు విశ్వనాథరెడ్డి
B. రాచకొండ విశ్వనాథశాస్త్రి
C. రావూరి సత్యనారాయణ
D. గోపీచంద్ త్రిపురనేని

28. డాంటే రచించిన 'డివైన్ కామెడి'ని తెలుగులోకి అనువదించిన వారు?

A. ఆర్.వి.ఆర్.
B. డా. ఎలినాగ
C. డా. లంకా శివరామ ప్రసాద్
D. డా. శివ ప్రసాద్

29. కూఁతు శబ్దానికి బహువచన రూపం

A. కూతురులు
B. కూతులు
C. కూతుర్లు
D. కూతుళ్లు

30. వీరేశలింగం పంతులు రాసిన అధిక్షేప నవల

A. సత్యరాజా పూర్వదేశ యాత్రలు
B. రాజశేఖర చరిత్ర
C. సత్యవతీ చరిత్ర
D. చంద్రమతీ చరిత్ర

31. తెలుగు పదాలు అధికంగా కలిగి ఉన్న ప్రాకృత భాషా కావ్యం

A. గాథాసప్తశతి
B. నాట్యశాస్త్రం
C. బసవ పురాణం
D. అంధక అట్టకథ

32. మొత్తం తెలుగులోనే ఉన్న శాసనం ఏ శతాబ్దంలో దొరికింది?

A. 4వ శతాబ్దం
B. 6వ శతాబ్దం
C. 7వ శతాబ్దం
D. 8వ శతాబ్దం

33. సీసపద్యరూపం కనిపిస్తున్న శాసనం ఏది?

A. నందవరం శాసనం
B. అద్దంకి శాసనం
C. చాళుక్య భీమరాజు ధర్మవరం శాసనం
D. ఏదీకాదు

34. నన్నయ అనువదించిన తెలుగు భారతం ఏ ప్రక్రియకు చెందింది?

A. చంపూకావ్యం
B. గద్యకావ్యం
C. పద్యకావ్యం
D. రూపక ప్రక్రియ

35. 'కవి' అనే పదం మొదట ఎందులో వాడబడింది?

A. రుగ్వేదం
B. అదర్వణ వేదం
C. సామవేదం
D. యజుర్వేదం

36. నన్నయ యుగానికి గల మరోపేరు ____________

A. కావ్యయుగం
B. ప్రబంధయుగం
C. పురాణ యుగం
D. అనువాద యుగం

37. నన్నయ కాలంలో గణితశాస్త్రం రచించిన కవి?

A. నారాయణభట్టు
B. పావులూరి మల్లన
C. భీమకవి
D. అధర్వణుడు

38. విష్ణు చిత్తీయం అనే పేరు ఏ కావ్యానికి ఉంది?

A. కళాపూర్ణోదయం
B. వసుచరిత్ర
C. ఆముక్తమాల్యద
D. మనుచరిత్ర

39. దాశరథి శతక కర్త ఎవరు?

A. దాశరథి
B. కంచెర్ల గోపన్న
C. ఆడిదము సూరకవి
D. బద్దెన

40. తాళ్ళపాక తిమ్మక్క రచించిన కావ్యం

A. మన్నారుదాసు విలాసం
B. ఉషా పరిణయం
C. విజయ విలాసం
D. సుభద్రా కళ్యాణం

41. తెలుగుదేశంలో కాలముఖి సంప్రదాయం ఏ మతానికి చెందింది?

A. శైవమతం
B. జైనమతం
C. వైష్ణవ మతం
D. బౌద్ధమతం

42. పాల్కురికి సోమన తర్వాత మరెవరూ వాడని అపురూపమైన ఛందం పేరేమిటి?

A. స్రగ్ధర
B. త్రిభంగి
C. తరువోజ
D. మద్యార్కర

43. ఉదాహరణ రచనకు మార్గదర్శి ఎవరు?

A. నన్నయ
B. తిక్కన
C. ఎఱ్రన
D. పాల్కురికి సోమన

44. ప్రథమాంధ్ర ప్రబంధంగా దేన్ని పేర్కొంటారు?

A. మను చరిత్ర
B. కుమార సంభవం
C. పారిజాతాపహరణం
D. పాండురంగమహాత్మ్యం

45. ప్రబంధ మండలి అని తన రచనను పేర్కొన్న కవి?

A. నన్నయ
B. తిక్కన
C. ఎర్రన
D. సోమన

46. 'శృంగార మంజరి' అనే గ్రంథాన్ని మంజరీద్విపదలో రాసిందెవరు?

A. జయదేవుడు
B. తాళ్ళపాక అన్నమయ్య
C. తాళ్ళపాక చిన్నన్న
D. తాళ్ళపాక తిమ్మక్క

47. ఎర్రన ఏ రాజు ఆస్థానకవిగా ఉండేవాడు?

A. అనవేమారెడ్డి
B. కాటయ వేమారెడ్డి
C. రాజరాజ నరేంద్రుడు
D. ప్రోలయ వేమారెడ్డి

48. హంస డింభకోపాఖ్యానం ఏ కావ్యంలోనిది?

A. హర విలాసం
B. ఉత్తర హరివంశము
C. కాశీఖండం
D. నృసింహ పురాణం

49. తెలుగులో వెలసిన మొదట హేళన కావ్యం ఏది?

A. క్రీడాభిరామం
B. పల్నాటి వీరచరిత్ర
C. శృంగార నైషధం
D. శృంగార శాకుంతలం

50. కుచేలుని భక్తి ఏ మార్గంలోకి వస్తుంది?

A. దాస్యం
B. ఆత్మనివేదన
C. సఖ్యభక్తి
D. శ్రవణం

51. కావ్యవాఙ్మయాన్ని స్వభావోక్తి వక్రోక్తిగా విభజించిన అలంకారికుడు

A. వామనుడు
B. దండి
C. కుంతకుడు
D. క్షేమేంద్రుడు

52. 'పంకజం' అనే శబ్దాన్ని అభిధ లోని ఏ భేదంగా గుర్తిస్తారు?

A. యౌగికం
B. రూఢం
C. యోగరూఢం
D. యౌగిక రూఢం

53. 'రక్తకన్నీరు' నాటక కర్త ఎవరు?

A. ఆత్రేయ B. గొల్లపూడి మారుతీరావు

C. జంధ్యాల D. పాలగుమ్మి పద్మరాజు

54. 'అక్కమహాదేవి చరిత్ర' అనే యక్షగానాన్ని రాసినదెవరు?

A. కందుకూరి రుద్రకవి B. బాల పాపాంబ

C. అన్నదానం వెంకటాంబ D. ప్రోలుగంటి చెన్నశౌరి

55. 'Folk Tales of Andhra Pradesh' గ్రంథాన్ని ప్రచురించిందెవరు?

A. తూమాటి దొణప్ప B. టి.వి. సుబ్బారావు

C. బి. రామరాజు D. ఆర్.ఎస్. సుందరం

56. నందంపూడి శాసనంలో 'ఆంధ్రశబ్దం' __________వాడబడింది.

A. భాషావాచిగా B. జాతి వాచిగా

C. కులం వాచిగా D. ఏదీకాదు

57. 'ఆంధ్రము, తెనుగు, తెలుగు' పరిణామాలను చారిత్రక ఆధారాలతో విశ్లేషించిన వ్యాస రచయిత ఎవరు?

A. జీరెడ్డి చెన్నారెడ్డి B. జి.ఎన్. రెడ్డి

C. చేకూరి రామారావు D. భద్రిరాజు కృష్ణమూర్తి

58. గిరతం పేరుతో నింద్రార్థ కావ్యాన్ని రాసిందెవరు?

A. కొప్పరపు కవులు B. రామకృష్ణకవులు

C. పింగళి కాటూరి కవులు D. తిరుపతి వెంకట కవులు

59. 'వాలకం' అనే కళారూపం ఏ ప్రాంతంలో ప్రచారంలో ఉంది?

A. గుంటూరు జిల్లా B. కృష్ణా జిల్లా

C. విశాఖ జిల్లా D. విజయనగరం జిల్లా

60. తమిళంలోని 'నెరుప్పు' తెలుగులో __________

A. నేర్పు B. నిప్పు

C. నెరుపు D. నెరపు

61. 'గిరీశం లెక్చర్లు' రాసిందెవరు?

A. గురజాడ అప్పారావు B. బసవరాజు అప్పారావు

C. గొల్లపూడి మారుతీరావు D. ముళ్ళపూడి వెంకటరమణ

62. మాధుర్యం ఉపయుక్తమయ్యే రసం

A. కరుణ రసం
B. శృంగారం
C. రౌద్రం
D. హాస్యం

63. 'కలుపు మొక్కలు' కథానికా రచయిత ఎవరు?

A. గురజాడ అప్పారావు
B. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
C. శ్రీపాద కృష్ణమూర్తి
D. మల్లాది రామకృష్ణ శాస్త్రి

64. ప్రధాన క్రియా వ్యాపారానికి ముందు జరిగే వ్యాపారాన్ని సూచించే క్రియ __________

A. చేదర్థక క్రియ
B. అన్నంత క్రియ
C. క్త్వార్థక క్రియ
D. అప్యర్థక క్రియ

65. 'శాసన శబ్దకోశము' కూర్చిన వారు ఎవరు?

A. కుందూరి ఈశ్వరదత్తు
B. చేకూరి రామారావు
C. బూదరాజు రాధాకృష్ణ
D. భద్రిరాజు కృష్ణమూర్తి

66. ''మేలిమి బంగరు మెలతల్లారా'' ఈ గేయపాదంలోని ఛందోగతిని గుర్తించండి.

A. మిశ్రగతి
B. త్రిశ్రగతి
C. చతురస్రగతి
D. ఖండగతి

67. త్రిలింగ శబ్దం తెలుగు శబ్దభవమని తెల్పిన మొట్టమొదటి గ్రంథం.

A. కావ్యాలంకార చూడామణి
B. అప్పకవీయం
C. అధర్వణ కారికావళి
D. ఆంధ్రశబ్దచింతామణి

68. కన్యాశుల్కం నాటకాన్ని మొట్టమొదటగా ప్రదర్శించిన నాటక సమాజం

A. సురభి నాటకసమాజం
B. దార్వాడ నాటకసమాజం
C. జగన్నాథ విలాసినీ నాటకసమాజం
D. ఆంధ్ర నాటకసమాజం

69. 'పిల్లికి భయపడతాడు' అన్న వాక్యంలో 'కి' __________ వాడబడింది.

A. హేత్వర్థంలో
B. బాంధవ్యార్థంలో
C. సహార్థంలో
D. రీత్యర్థంలో

70. ద్రావిడ పద వ్యుత్పత్తికోశం నిర్మించినవారు ఎవరు?

A. ఎలిస్ కాల్డ్ వెల్
B. కాంబెల్, కిట్టెల్
C. మెకంజీ, బ్రౌన్
D. ఎమెనో, బరో

71. హృదయేశ్వరి ఖండకావ్యం రాసిందెవరు?

A. తల్లావఝ్జల శివశంకరశాస్త్రి
B. ఆరుద్ర
C. దువ్వూరి రామిరెడ్డి
D. విశ్వనాథ సత్యనారాయణ

72. 'థింసా' నృత్యం ఏ ప్రాంతంలో ప్రచారంలో ఉంది?

A. కర్ణాటక
B. అరకులోయ
C. తమిళనాడు
D. కేరళ

73. 'సంధి' అన్న గ్రంథాన్ని రాసిన వారు?

A. జయంతి రామయ్యపంతులు
B. అబ్బూరి రామకృష్ణారావు
C. జి.యన్.రెడ్డి
D. కోరాడ రామకృష్ణయ్య

74. ఆముక్తమాల్యదకు స్ఫూర్తినిచ్చిన మూలగ్రంథకర్త?

A. రామానుజాచార్యులు
B. అప్పలాచార్యులు
C. గరుడ వాహన పండితుడు
D. తాతాచార్యులు

75. సంస్కృత నాటకాలను మొట్టమొదటగా తెలుగులోకి అనువదించిన వ్యక్తి

A. కోలాచలం శ్రీనివాసరావు
B. వావిలాల వాసుదేవశాస్త్రి
C. ధర్మవరం కృష్ణమాచార్యులు
D. పి.వి. రాజమన్నారు

76. మూలద్రావిడ భాషలోని 'ఇ,ఉ'లు అకారం ముందు తెలుగులో __________

A. ఏ, ఓ లుగా మారతాయి
B. ఇ,ఉ లుగా మారతాయి
C. ఉ, ఊ లుగా మారతాయి
D. ఉ,ఎ లుగా మారతాయి

77. మిన్నేరు, మున్నీరు గ్రంథాలను ప్రచురించిందెవరు?

A. బి. రామరాజు
B. జి.యస్. మోహన్
C. నేదునూరి గంగాధరం
D. నేదునూరి కృష్ణమూర్తి

78. రామరథ భారతంలో ఏ పర్వంలో ఉంది?

A. ఆది పర్వం
B. అరణ్యపర్వం
C. భీష్మ పర్వం
D. శాంతిపర్వం

79. వర్ణవ్యత్యయం జరిగిన రూపం

A. –లో
B. –లోన
C. –ళోన
D. –లోని

80. అనుచిత విభాగానికి ఉదాహరణ రూపాలు

A. అడుగులు, మడుగులు
B. ఎలుకలు, చిలుకలు
C. ఏనుగులు, తొడుగులు
D. అలకలు, చిలుకలు

81. శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన నర్తకి ఎవరు?

A. కుప్పాయి
B. లకుమ
C. మాచలదేవి
D. కర్పూర తిలక

82. నవ్వుటాలలో జరిగిన మార్పు

A. వర్ణాగమం
B. వర్ణ సమీకరణం
C. వర్ణ వ్యత్యయం
D. స్వర విశ్లేషం

83. కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందిన తొలి తెలుగు రచయిత ఎవరు?

A. సురవరం ప్రతాపరెడ్డి
B. గంగుల శాయిరెడ్డి
C. కట్టమంచి రామలింగారెడ్డి
D. దువ్వూరి రామిరెడ్డి

84. 'ఆంధ్ర వ్యాకరణ వికాసం' గ్రంథకర్త ఎవరు?

A. కోరాడ మహాదేవశాస్త్రి
B. శలాక రఘునాథ శర్మ
C. బొడ్డుపల్లి పురుషోత్తం
D. అమరేశం రాజేశ్వర శర్మ

85. ''తనదు విభుని వేరు తరుణి కిచ్చి
తాళవశమే ఎట్టి దానికైన'' అని రాసిన కవయిత్రి ఎవరు?

A. ముద్దుపళణి
B. రంగాజమ్మ
C. తాళ్ళపాక తిమ్మక్క
D. తరిగొండ వెంగమాంబ

86. 'ఉపమైకా శైలూషీ' అన్న అలంకారికుడు

A. విద్యానాథుడు
B. అప్పయ దీక్షితులు
C. భీమహుడు
D. రుద్రటుడు

87. ఇండోయూరోపియన్ భాషల ప్రభావంతో తెలుగులోకి వచ్చిన వాక్య నిర్మాణం

A. క్రియా సహిత వాక్యాలు
B. కర్తరీ ప్రయోగం
C. కర్మణీ ప్రయోగం
D. అసమాపక వాక్యాలు

88. ఆదిదము సూరకవి రామలింగేశ్వర శతకం ఏ ఛందస్సులో రాయబడింది?

A. కందం
B. సీసపద్యం
C. ఆటవెలది
D. తేటగీతి

89. 'వాడుక భాష రచనకు కొన్ని నియమాలు' అనే గ్రంథాన్ని ఎవరు రాశారు?

A. టి.ఎమ్. శేషగిరి శాస్త్రి
B. గిడుగు రామ్మూర్తి పంతులు
C. టేకుమల్ల కామేశ్వరరావు
D. వీరేశలింగం పంతులు

90. ద్రావిడ భాషల్లో తాలవ్యీకరణ జరగని భాష

A. కన్నడం
B. మలయాళం
C. గోండి
D. తమిళం

91. పల్లవుల కాలంనాటి రాతిమంటపాల నిర్మాణరీతిని ఏమని వ్యవహరించారు?

A. రాజసింహ శైలి
B. మహామల్ల శైలి
C. అపరాజిత శైలి
D. మహేంద్ర శైలి

92. 'సుందర ధరహాస రుచులు' లోని అలంకారం

A. ఛేకాను ప్రాసం
B. లాటాను ప్రాసం
C. యమకం
D. వృత్త్యానుప్రాసం

93. 'హిత సూచిని' గ్రంథకర్త ఎవరు?

A. సామినేని ముద్దునరసింహనాయుడు
B. ఏనుగుల వీరాస్వామి
C. త్రిపురనేని రామస్వామి చౌదరి
D. వెన్నెలకంటి సుబ్బారావు

94. 'ఉర్దు' అనే పదానికి అర్థం ____________

A. నౌకాదళం
B. కాల్బలం
C. గజబలం
D. సైనిక శిబిరం

95. తెలుగు పదాల 'అంతంలోని అచ్చు' సంధిలోపించటం ______ శతాబ్దాలనుంచి కనిపిస్తుంది.

A. క్రీ.శ. 9–10 శతాబ్దాల
B. క్రీ.శ. 7–8 శతాబ్దాల
C. క్రీ.శ. 6–7 శతాబ్దాల
D. క్రీ.శ. 5–6 శతాబ్దాల

96. దీర్ఘ సమాసాలు లేని విడి విడి పదాల కూర్పు.

A. ఓజస్సు
B. ప్రసాదం
C. సమత
D. మాధుర్యం

97. 'ఆంధ్ర వచన వాఙ్మయం' గ్రంథ రచయిత ఎవరు?

A. ఎమ్. కులశేఖరరావు
B. ఎస్.వి. రామారావు
C. నిడదవోలు వెంకట్రావు
D. సురవరం ప్రతాపరెడ్డి

98. ఈ క్రింది వాటిలో ఏది ధాతుజ విశేషణం

A. తింటున్న
B. తిని
C. తింటూ
D. తినక

99. 'నాగబు'ను మొదటి తెలుగుపదంగా గుర్తించిందెవరు?

A. వేటూరి ఆనందమూర్తి
B. వేటూరి ప్రభాకరశాస్త్రి
C. వేటూరి సుందరరామ్మూర్తి
D. చిలుకూరి నారాయణరావు

100. ఈ ఛందస్సులో ప్రాసయతి వాడవచ్చును.

A. ఉత్పలమాల
B. చంపకమాల
C. ఆటవెలది
D. శార్దూలం

★★★